మున్సిపల్ అధికారుల ముందస్తు చర్యలు

ఖానాపూర్, జూన్ 8 : రానున్న వానకాలం దృష్టిలో పెట్టుకొని ఖానాపూర్‌లోని పలు కాలనీల్లోకి అటవీ ప్రాంతం నుంచి వరదనీరు రాకుండా మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం జేకే నగర్ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అటవీ ప్రాంతంలోని చెక్‌డ్యాం నుంచి పట్టణంలోకి వచ్చే వరద నీరు ఇతర ప్రాంతాలకు మళ్లించాలని అటవీ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కాలనీల్లోని డ్రైనేజీల్లో చెత్త నిలువ లేకుండా సిబ్బందిచే ఎప్పటికప్పుడు తగిన చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఆయన వెంట కాలనీవాసులు యూసుఫ్‌ఖాన్, రాములు, వెంకటేశ్, రాజు, మల్లేశ్ ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

వినతిపత్రం ఇస్తున్న మండలాధ్యక్షుడు మున్సిఫ్

బోథ్, జూన్ 8 : కుచులాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నూతనంగా భవనం నిర్మిస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు మున్సిఫ్ శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎంఈవో కార్యాలయాల్లో సూపరింటెండెంట్ రాజేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న ఆ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీధర్ కుటుంబానికి ఆర్థిక సాయం

చెక్కు అందజేస్తున్న మోహన్‌రావ్‌పటేల్

తానూర్, జూన్ 8 : ఎల్వత్ గ్రామంలో ఈ నెల 5వ తేదీన పిడుగుపాటుతో శ్రీధర్ అనే బాలుడు మృతి బాలుడు మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మోహన్‌రావ్ ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావ్‌పటేల్ పరామర్శించారు. శ్రీధర్ తల్లితండ్రులు కవితసాయినాథ్‌కు రూ.10 వేల చెక్కును అందజేశారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

ఐటీడీఏ పాలక మండలిని ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న సోయం దేవు

ఉట్నూర్ రూరల్, జూన్ 8 : ఐటీడీఏ పాలక మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు సోయం దేవు అన్నారు. శనివారం దేవుగూడ గ్రామంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి జరగాలంటే తప్పని సరిగా ఐటీడీఏ ట్రైబల్ అడ్వాయిజరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఐటీడీఏ ద్వారా ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని అన్నారు. టీటీసీ, బీఈడీ చదివిన విద్యార్థులు చాలా రోజుల నుంచి వేచి చూస్తున్నారని అన్నారు. ఈ నెల 28వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే సమావేశాలకు నాయకులు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, DURGAM SWARUPA RANI, D/o. Durgam Durgaiah, R/o. H.No: 3-149/A, Kyathanpally, Mandamarri (M), Mancherial (Dist.), intended to Change My Daughter Name from KUMARI JANGAM DHRITHIKA to KUMARI DURGAM DHRITHIKA.
NT-334231

★I, DURGAM SWARUPA RANI, D/o. Durgam Durgaiah, R/o. H.No: 3-149/A, Kyathanpally, Mandamarri (M), Mancherial (Dist.), intended to Change My Daughter Name from KUMARI JANGAM CHAITHRIKA to DURGAM CHAITHRIKA.
NT-334231

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

లోకేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శన

సీఐతో మాట్లాడుతున్న ఎస్పీ జానకి షర్మిల

లోకేశ్వరం, జూన్ 8 : లోకేశ్వరం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఎస్పీ జానకి షర్మిల సందర్శించారు. బాసర వెళ్తున్న క్రమంలో ఆమె లోకేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ విశాలంగా ఉందని, విస్తృతంగా మొక్కలు నాటి పరిసరాలు పచ్చదనంతో కళకళలాడేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఆమె వెంట భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, ముథోల్ సీఐ మల్లేశ్, ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

అధ్వానంగా తయారైన మట్టి రోడ్డు

ప్రయాణం.. నరకప్రాయం

గాదిగూడ మండలం మారేగావ్ నుంచి పూనగూడకు వెళ్లే మట్టిరోడ్డు ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఈ మట్టి రోడ్డుపై రాళ్లు, అడుగుడగునా పెద్దపెద్ద గుంతలున్నా మరమ్మతులు చేపట్టడం లేదు. వేసవికాలంలో ప్రయాణం ఏదోలా సాగించినా వానకాలంలో మాత్రం ప్రయాణం నరకంగా మారుతుందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాలతో వరదలకు రోడ్డంతా బురదమయంగా మారుతుందని వాపోతున్నారు. కనీసం ద్విచక్ర వాహనం తిరగలేని పరిస్థితి. పాదచారులకు అవస్థలు తప్పవంటున్నారు. అత్యసవర సమయంలో తమ గ్రామానికి కనీసం అంబులెన్స్ రాలేని పరిస్థితి నెలకొంది. కేసీఆర్ ప్రభుత్వం జీటీరోడ్డు మంజూరు చేసినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -నార్నూర్, జూన్ 8

కిషన్‌రెడ్డిని కలిసిన ఎంపీ నగేశ్

కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ నగేశ్, నాయకులు

తాంసి, జూన్ 8 : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఢిల్లీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ సభ్యుడిగా గెలుపొందిన గొడం నగేశ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కిషన్ రెడ్డికి ఎంపీ నగేశ్, తాంసి జడ్పీటీసీ తాటిపల్లి రాజు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏర్పాటు చేయబోతున్న కేంద్ర మంత్రివర్గంలో ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేశ్‌కు సముచిత స్థానం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. సహాయ మంత్రి పదవి ఇప్పిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సదానందం, ప్రశాంత్, వెంకన్న, రాజేశ్, చంద్రకాంత్, వామన్ పటేల్ పాల్గొన్నారు.

ఒమన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఒమన్‌లో కేక్ కట్ చేస్తున్న తెలంగాణ ప్రజలు, ఎన్నారైలు

ఖానాపూర్, జూన్ 8: ఒమాన్ దేశంలో శుక్రవారం రాత్రి ఇండియన్ సోషల్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఖానాపూర్‌కు చెందిన కన్వీనర్ గుండేటి గణేశ్, కో-కన్వీనర్ లక్ష్మణ్ తెలిపారు. అక్కడి మల్టీపర్పస్ హాల్‌లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. మహిళలు, యువతీ, యువకులు సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రాశ్చాత్య నృత్యాలు, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కోర్ అండ్ జాయింట్ కమిటీ సభ్యులు, తెలంగాణ ప్రజలు, ఎన్నారైలు హాజరయ్యారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చిన్నారి భానుకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఇంద్రవెల్లి, జూన్ 8: డోంగర్‌గాం గ్రామానికి చెందిన భార్యాభర్తలు అనక సంతోష్, స్వప్న గురువారం పిడుగుపాటుతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ పరామర్శించారు. తనవంతుగా రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉన్నారు.


సారంగాపూర్: పరామర్శిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు

సారంగాపూర్, జూన్ 8: దుర్గానగర్‌తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త జాదవ్ పండిత్ కుమారుడు జాదవ్ కృష్ణ అనే బాలుడు శుక్రవారం పిడుగుపాటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం డీసీసీ అధ్యక్షకుడు కూచాడి శ్రీహరిరావు, కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పరామర్శించారు. వారి వెంట జడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్సయ్య, ఎంపీటీసీ వెంకటరమాణారెడ్డి, నాయకులు ఉన్నారు.

11న ఆలయ హుండీ లెక్కింపు

బాసర, జూన్ 8 : బాసర సరస్వతీ అమ్మవారికి భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపును ఈ నెల 11వ తేదీన లెక్కించనున్నట్లు ఆలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో ఆలయ సిబ్బంది, పాల్గొననున్నారు.

రాజీయే.. రాజమార్గం

భైంసా: కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి దేవేంద్ర బాబు

భైంసా, జూన్ 8 :చిన్నచిన్న తగదాలకు రాజీయే రాజమార్గమని భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు అన్నారు. రాజీమార్గంతో సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం భైంసాలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 248 కేసులు పరిష్కారం

బోథ్, జూన్ 8 : బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 248 కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి బీ హుస్సేన్ తెలిపారు. బ్యాంకుకు సంబంధించిన 33 కేసుల్లో రూ.39 లక్షల 75 వేలు రికవరీ కావడంతో ఆ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. సీసీ కంప్రమైస్ కేసులు 26, ఓఎస్ కేసులు 3, ఎక్సైజ్‌కు సంబంధించి 51, ఎస్టీసీకి సంబంధించి 112, సీసీ(అడ్మిన్)కు సంబంధించిన 26 కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్ పాండే, పీసీ శ్రీధర్, న్యాయవాదులు సుభాష్, మోహన్ రావ్, అంగద్‌కేంద్రే, పంద్రం శంకర్, ఆడె హరీశ్, కుమ్మరి విజయ్‌కుమార్, జమీల్, దమ్మపాల్, బోథ్, బజార్‌హత్నూర్ ఎస్ఐలు రాము, నరేశ్, కోర్టు పీసీ పాల్గొన్నారు.

బోథ్: కక్షిదారులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి బీ హుస్సేన్

చేప మందు పంపిణీ

చేప మందు వేస్తున్న సగ్గం బ్రదర్స్

సారంగాపూర్, జూన్ 8: బీరవెల్లి గ్రామంలో మృగశిరకార్తెను పురస్కరించుకొని శనివారం చేప మందును పంపిణీ చేశారు. సగ్గం కృష్ణ, సగ్గం లింగం బ్రదర్స్ కలిసి ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం వరకు హస్తమా, దగ్గు, దమ్ము, ఉబ్బసం తదితర దీర్ఘకాలిక రోగులకు చేప మందు వేశారు. అలాగే గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. నిర్మల్, ఆదిలాబాద్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి రోగులు వచ్చి చేప మందును వేయించుకున్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

ఏకరూప దుస్తులు చూపిస్తున్న విద్యార్థులు

ఇచ్చోడ(సిరికొండ), జూన్ 8 : సిరికొండ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సరస్వతి గ్రామంలో టీడబ్ల్యూపీఎస్ పాఠశాల, ఫకీర్‌పేట్‌లో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పోసాని ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ లక్ష్మిబాయి, వీవోఏ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి సన్మానం

విద్యార్థినిని అభినందిస్తున్న వైద్యులు, నాయకులు

భైంసా, జూన్ 8 : భైంసాలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో నీట్‌లో 578 మార్కులు రావడంతో శనివారం పెండెపు శ్రీజను పూలమాల శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ నగేశ్, డా. దామోదర్ రెడ్డి, నూకల సురేశ్, గోపాల్ ,కిషన్, సుదర్శన్, దత్తురాం పటేల్, గంగాధర్, శివ కుమార్, రాజేశ్వర్, సాయినాథ్, నవీన్, దేవేందర్, భోజన్న, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సాయం

ఎంబీబీఎస్ విద్యార్థిని సన్మానిస్తున్న బీఎంఎం సభ్యులు

ఎదులాపురం, జూన్ 8 : చదువుల్లో ప్రతిభ కనబర్చిన పేద విద్యార్థులకు సాయం అందించనున్నట్లు ఆదిలాబాద్ బ్రాహ్మణ మిత్రమండలి అధ్యక్షుడు విశ్వాస్ నిర్మల్కర్ తెలిపారు. శనివారం పట్టణంలోని తిర్పెల్లి రామాలయంలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2012లో ఏర్పాటైన బ్రాహ్మణ మిత్రమండలి స్ఫూర్తి కార్యక్రమం పేరిట చదువుల్లో ప్రతిభ కనుపర్చిన విద్యార్థులను సన్మానిస్తున్నట్లు తెలిపారు. బీఎంఎం ఆధ్వర్యంలో 12 సంవత్సరాలుగా వివిధ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహం అందిస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 22 మంది పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులతో పాటు ఎంబీబీఎస్, ఎండీ, ఐఐటీ లో సీట్ల సాధించిన విద్యార్థులను సన్మానించారు. వీరితో పాటు ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సుశీల్‌కుమార్, ఏవో హరిదాస్, ఉపాధ్యాయురాలు కృష్ణవేణిలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ మిత్రమండలి కోశాధికారి సంతోష్ టెంబెకర్. కోశాధికారి ధనుంజయ్, బ్రాహ్మణ్ సమాజ్ అధ్యక్షుడు అన్నోజుల సంతోష్. కోశాధికారి అభిలాష్ టెంబేకర్, బీఎంఎం సభ్యులు హరీశ్ జోషి, నాగరాజు, దేవళ్ల సంతోష్, విజయసారథి, అరుణ్ బొందిడి, జైసింహరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ముథోల్, జూన్ 8 : ముథోల్‌లోని భైంసా- బాసర రహదారిపైన శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాసర మండలం బిద్రెల్లి గ్రామానికి చెందిన కామన్న పటేల్ (55) అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ సాయికిరణ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. ముథోల్ నుంచి బిద్రెల్లికి వెళ్తున్న కామన్న పటేల్ ద్విచక్రవాహానికి భైంసా నుంచి బాసర వెళ్తున్న ద్విచక్రవాహనం వెనుక నుండి ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం చర్యలు

ఇంద్రవెల్లి, జూన్ 8: మహిళా సంఘాలకు చెందిన గ్రూపు సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చేందేందుకు ఐకేపీ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఐకేపీ సీసీలు రంజన్న, రుక్మాబాయి అన్నారు. శనివారం ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హీరాపూర్‌లోని విఠల్‌సాయి వీవోకు చెందిన గ్రూపు మహిళలు కుడుతున్న విద్యార్థుల దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కుట్టుమిషన్ శిక్షణ అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ షేక్ ఫిరోజ్, గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్య ఆడిట్ ప్రారంభం

కుంటాల, జూన్ 8 : ఆర్థిక సంవత్సరం 2023-24 కాలం నాటి ఆర్థిక లావాదేవీలను చార్టర్డ్ అకౌంటెంట్ సునీల్ అండ్ అసోసియేషన్ మండల సమాఖ్య, 22 గ్రామ సంఘాల ఆడిట్ నిర్వహించనున్నట్లు అశోక్ తెలిపారు. ఇందులో ఆడిటర్ సునీల్, సీబీవో ఆడిటర్ పోశెట్టి, ఏపీఎం అశోక్, సీసీలు పెంటన్న, యూసుఫ్, కవిత, అకౌంటెంట్ శివ ప్రసాద్, వీవోఏలు పాల్గొన్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నిర్మల్ అర్బన్, జూన్ 8 : నిర్మల్‌లోని వెంకటాపూర్ కాలనీలో గల మహాగణపతి శ్రీ లక్ష్మీ నర్సింహ దత్తసాయి ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ దర్మకర్తలు కొరిపెల్లి దేవేందర్ రెడ్డి తెలిపారు. కల్యాణోత్సవంలో భాగంగా ఉదయం నుంచి పూజలు, లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నందున పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

కొనసాగుతున్న బడిబాట

భైంసా: మాట్లాడుతున్న కౌన్సిలర్ చందులాల్

భైంసా, జూన్ 8 : పట్టణంలోని ఏపీనగర్, పిప్రి కాలనీలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చందులాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నందున విద్యార్థులను చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్పీలు నరేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సోన్, జూన్ 8: నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వం ఉచితంగా విద్యతో పాటు భోజనం, యూనిఫాం, తదితర వాటిని అందిస్తోందన్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావు సంతాప సభ

ఎదులాపురం: రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

ఎదులాపురం, జూన్ 8 : అక్షర యోధుడు, ఈనాడు, ఈటీవీ సంస్థల అధినేత రామోజీరావు మరణించడం పత్రిక రంగానికి తీరని లోటని జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్ నూకల దేవేందర్ అన్నారు. రామోజీరావు హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ తుడి శ్వాస విడిచిన నేపథ్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు మేడిపట్ల సురేశ్, జేఏసీ కో కన్వీనర్ వెంకటేశ్, పాత్రికేయులు కందుల మహేందర్, సారంగపాణి, నరేశ్, గంట వినోద్, అశోక్, రవీందర్, పిట్ల రాము, బేగ్, సంద సురేశ్, మోహిజ్, రాజేశ్, గోపి, నర్సింగ్, దీపక్, అజయ్, నీలేశ్, శ్రీకాంత్, కిరణ్, అస్మత్‌అలీ, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్, జూన్ 8: మీడియా రంగంలో రామోజీరావు సేవలు మరువలేనివని ప్రెస్‌భవన్ గౌరవాధ్యక్షుడు పొదిల సుదర్శన్ అన్నారు. శనివారం ఉట్నూర్ ప్రెస్‌క్లబ్‌లో రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జాడి మల్లేశ్, సభ్యులు జావిద్ పాల్గొన్నారు.

చేప మందు పంపిణీ


ఎఐఎగా బాధ్యతలు స్వీకరిస్తున్న సుమలత

లక్ష్మణచాంద, జూన్ 8: లక్ష్మణచాంద ఎస్ఐగా శనివారం సుమలత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పని చేసిన శ్రీకాంత్ బదిలీపై సారంగాపూర్‌కు వెళ్లారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సుమలతకు పోలీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బోథ్, జూన్ 8 : మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. శనివారం నాగపూర్, ధన్నూర్(బీ) గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగపూర్ గ్రామంలో తాగునీటి, రోడ్డు సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపుతామన్నారు. ఇటీవల బాణాల సతీశ్‌కుమార్, తొర్తి చిన్న భోజన్న (తోటన్న)మృతి చెందగా బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాల్ల ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్, బోందిడి మాజీ సర్పంచ్ గజానంద్, సుభాష్, నాయకులు అభిరెడ్డి, వినిత్ రెడ్డి, భోజారెడ్డి, రాథోడ్ గోవింద్, మోర స్వామి, పసుల భూమయ్య ఉన్నారు.


పరామర్శిస్తున్న ఆడె గజేందర్